# పాఠం 18 స్వతంత్ర భారతదేశం
(మొదటి ముప్పై సంవత్సరాలు - 1947-1977)

## కీలక భావనలు

- **మొదటి సార్వత్రిక ఎన్నికలు:** 1952 లో జరిగాయి.
- **ఏకపార్టీ ఆధిపత్యం:** ఒకే పార్టీ వరుసుగా ఎక్కువ కాలం అధికారంలో కొనసాగటాన్ని ఏకపార్టీ ఆధిపత్యం అందురు.
- **రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ:** స్వాతంత్ర్యం అనంతరం ఉన్న రాష్ట్రాలను 1956 లో మార్పులు చేర్పులు చేయటం జరిగింది. దీనినే రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ అందురు.
- **రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ కమీషన్:** ఫజుల్ ఆలీ నేతృత్వంలో రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ కోసం దీనిని ఏర్పాటు చేసారు.
- **రాష్ట్రాల పున:వ్యవస్థీకరణ చట్టం:** ఇది 1956 లో చేయబడింది. దీని ప్రకారం భారత దేశంలో 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.
- **విదేశీ విధానం:** ఇతర దేశాలతో సంబంధాలను ఏర్పాటు చేసుకోవటానికి సంబంధించిన విధానాన్ని "విదేశీ విధానం" అందురు.
- **అధికార భాషా చట్టం:** హిందీని అధికార భాషగా చేస్తూ ఈ చట్టాన్ని 1963 లో చేసారు.
- **హిందీ వ్యతిరేక ఉద్యమం:** హిందీని జాతీయ భాషగా చేయటాన్ని వ్యతిరేకిస్తూ, DMK పార్టీ తమిళనాడు రాష్ట్ర వ్యాప్తంగా హిందీ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టింది.
- **హరిత విప్లవం:** ఆహార ధాన్యాల ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించిన వ్యూహం ఇది.
- **ప్రాంతీయ ఉద్యమాలు:** వివిధ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో స్థానిక సమస్యలపై, ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చుకొనుటకు ఈ ఉద్యమాలు జరిగాయి.
- **జాతీయకరణ:** ప్రవేటు సంస్థలను, బ్యాంకులను ప్రభుత్వ పరం చేయటాన్ని జాతీయకరణ అందురు.
- **వామపక్ష పంథావైపు మలుపు:** బంగ్లాదేశ్ యుద్ధంలో గెలిచిన తరువాత నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ "గరీబీ హటావో" పేరుతో పేదరిక నిర్మూలణకు అనుసరించిన విధానాన్ని "వామపక్ష పంథావైపు మలుపు" గా పిలుస్తారు.

www.digitalsocialteacher.in

- **అత్యవసర పరిస్థితి:** పౌరుల ప్రాథమిక హక్కులపై సైతము పరిమితులను విధిస్తూ పాలనలో మార్పులను తీసుకువచ్చే స్థితిని అత్యవసర పరిస్థితి అందురు.
- **42 వ రాజ్యాంగ సవరణ:** ఇది 1976 లో చేయబడింది. దీని ద్వారా దిగువ మార్పులు చోటుచేసుకున్నాయి.
    1. ఎన్నికల వివాదాలలో న్యాయస్థానం జోక్యం లేకుండా పోయింది.
    2. రాష్ట్రాల కంటే కేంద్ర ప్రభుత్వానికి అధికారాలు ఎక్కువ లభించాయి.
    3. న్యాయ వ్యవస్థ పార్లమెంట్ లోబడి ఉండేలా చేసింది.
    4. లోక్ సభ కాలపరిమితి 5 సంవత్సరాల నుండి 6 సంవత్సరాలకు పెరిగింది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో సామాజిక-ఆర్థిక మార్పు తీసుకురావడానికి ఏ చర్యలు చేపట్టారు?**

i. రాజ్యాంగ ప్రవేశికలో సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని, హోదా, అవకాశాలలో సమానత్వాన్ని కల్పించడానికి హామీ ఇచ్చారు.

ii. దీనికి అనుగుణంగా రాజ్యాంగం ఏర్పడిన నెలరోజులకు ప్రణాళికా సంఘాన్ని ఏర్పరచారు.

iii. జవహర్‌లాల్ నెహ్రూ అభిప్రాయం ప్రకారం వ్యవసాయ రంగంలో మార్పు తీసుకుని వస్తే అది గ్రామీణ రంగ రాజకీయ, సామాజిక, ఆర్థిక మార్పు అవుతుంది.

iv. సామాజిక-ఆర్థిక మార్పు కోసం నెహ్రూ చూపిన మార్గంలో మూడు అంశాలు ఉన్నాయి. అవి: భూసంస్కరణలు, వ్యవసాయ సహకార సంఘాలు, స్థానిక స్వపరిపాలన

v. సామాజిక మార్పు కోసం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారికి వివిధ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించారు.

vi. అల్ప సంఖ్యాక వర్గాల వారి కోసం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకున్నారు.

**2. ఒక పార్టీ ఆధిపత్యం అంటే ఏం అర్థం చేసుకున్నారు? అది ఎన్నికల్లో మాత్రమే ఆధిపత్యమా లేక సిద్ధాంత భావజాలంలో కూడా ఆధిపత్యమా?**

i. ఒకే రాజకీయ పార్టీ వరుసగా ఎక్కువ కాలం పాటు ప్రభుత్వ అధికారంలో కొనసాగటాన్ని ఏక పార్టీ ఆధిపత్యంగా పిలుస్తారు.

ii. స్వతంత్ర భారతదేశంలో 1952, 1957, 1962లలో జరిగిన మొదటి మూడు సార్వత్రిక ఎన్నికల్లో ఇతర అభ్యర్థులను నామ మాత్ర స్థానాలకు పరిమితం చేసి భారత జాతీయ కాంగ్రెస్ అఖండ విజయాలు సాధించింది.

అనేక రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలను ఏర్పాటు చేసింది. ఈ విధంగా భారతదేశంలో తొలి ముప్పై సం॥ఏకపార్టీ ఆధిపత్యం కొనసాగింది.

iii.కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం కేవలం ఎన్నికల్లో మాత్రమే కనిపించేది. ఇది సిద్ధాంత భావజాలంలో కన్పించదు.

i. ఎందుకంటే కాంగ్రెస్‌లో ఎల్లప్పుడూ అంతర్గతంగా చిన్న చిన్న బృందాలు ఉండేవి. ఇవి నాయకుల మధ్య పోటీ కారణంగా ఏర్పడ్డాయి. పార్టీ లక్ష్యాలతో వీళ్లు ఏకీభవించినప్పటికీ కొన్ని విధానాల విషయంలో విభేదాలు ఉండేవి.

**3. ఐక్యత సాధించే అంశంగానో లేక విభజించే దానిగానో భారతదేశ రాజకీయాలా భాష కేంద్ర బిందువుగా అనేక సార్లు తెరమీదకు వచ్చింది. ఈ ఘటనలను గుర్తించి వాటిని వివరించండి.**

**భారతదేశ రాజకీయాలలో 'భాష' స్థానం:**

i. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశం ఎదుర్కొన్న మొదటి సవాళ్లలో భాష ప్రాతిపదికన రాష్ట్రాలను పునఃవ్యవస్థీకరించడం.

ii. బ్రిటీష్ వారి కాలంలో ఒక రాష్ట్రంలో అనేక భాషలు మాట్లాడే ప్రజలు ఉండేవారు. ఒక భాష మాట్లాడే వారంతా ఒక రాష్ట్రంలోకి రావాలనే డిమాండ్ పెరిగింది.

iii. ఈ విధంగా సంయుక్త కర్ణాటక, సంయుక్త మహారాష్ట్ర, మహాగుజరాత్, సిక్కులకు పంజాబ్, ట్రావెన్‌కోర్-కొచ్చిన్ సంస్థానాల విలీనం వంటి డిమాండ్లు ఉన్నాయి.

iv. అయితే అప్పటికే మతం ఆధారంగా దేశ విభజన జరిగి దేశంలో అనేక రకాల అల్లర్లు జరగడంతో భాష ప్రాతిపదికన రాష్ట్రాలను విభజిస్తే దేశం ముక్కలు కావడానికి దారి తీస్తుందని భయపడ్డారు.

v. మద్రాసు ప్రెసిడెన్సీలోని తెలుగు మాట్లాడే ప్రజలు అన్నింటికంటే తీవ్ర ఉద్యమాన్ని చేపట్టారు. దీని ఫలితంగా 1953 అక్టోబరు 1న ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది.

vi. 1953లో రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ సంఘం ఏర్పడింది.ఈ కమిటీ భాష ఆధారంగా రాష్ట్రాలను పునఃవ్యవస్థీకరించాలని సూచించింది. దీని సిఫార్సులను 1956లో పార్లమెంట్ ఆమోదించింది.

vii. ఈ చట్టం ఆధారంగా 1953 అక్టోబరులో ఏర్పడిన ఆంధ్రరాష్ట్రంలో హైదరాబాద్ రాష్ట్రంలోని తెలుగు మాట్లాడే తెలంగాణాన్ని విలీనం చేసి 1956 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. భాషాప్రయుక్త రాష్ట్రాలలో ఇదే తొలి రాష్ట్రం. ఈ విధంగా మొత్తం 14 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతాలు ఏర్పడ్డాయి.

**4. 1967 ఎన్నికల తర్వాత రాజకీయ వ్యవస్థలో వచ్చిన ముఖ్యమైన మార్పులు ఏవి?**

భారతదేశ చరిత్రలో 1967 ఎన్నికలు చాలా కీలకమైనవి. ఎన్నికలను ప్రజలు చాలా ముఖ్యంగా పరిగణిస్తున్నారని, వాటికి తమదైన ఉనికి ఉందని ఈ ఎన్నికలు రుజువు చేశాయి.

**ముఖ్యమైన మార్పులు:**

i. స్వాతంత్ర్యం తర్వాత తొలిసారిగా కాంగ్రెస్ తక్కువ ఆధిక్యంతో ఎన్నికైంది. ఆ పార్టీ 284 స్థానాలకే పరిమితమైంది.

ii. అనేక రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ ఘోరపరాజయాన్ని చవి చూసింది. ఉదా: తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్, రాజస్తాన్, పంజాబ్.

iii. ఈ ఓటములతో కాంగ్రెస్ పార్టీ అంతరంగికంగా బలహీనపడింది. ఉత్తరాదిలో స్వల్ప మెజారిటీ పొందిన రాష్ట్రాలలో దాని ప్రతినిధులు ప్రతిపక్షాలకు ఫిరాయించారు. ఫలితంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోయి సంయుక్త విధాయకదళ్ (ఎస్‌వీడీ) ఆధ్వర్యంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అయితే ఇవి ఎక్కువ రోజులు నిల్వలేదు.

iv. ప్రాంతీయ పార్టీల ఆధిక్యత ప్రారంభమైనది.

v. ఈ విధంగా భారతదేశంలో 1967 తర్వాత ఒక రకమైన ప్రజాస్వామిక తిరుగుబాటు వచ్చిందని చెప్పవచ్చు.

**5. రాష్ట్రాలను ఏర్పరచడానికి మరొక ఆధారం ఏమైనా ఉందా? భాష ఆధారంగా పునఃవ్యవస్థీకరణ కంటే అది ఏవిధంగా మెరుగైనదిగా ఉండేది?**

స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలోని రాష్ట్రాలను పునఃవ్యవస్థీకరించడానికి భాషను ఆధారం చేసుకున్నారు. ఇంకా ఏ ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోలేదు. కాని దీని వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయి. భాష కాకుండా 'భౌగోళిక వనరుల' ఆధారంగా పునఃవ్యవస్థీకరిస్తే బాగుండేదని నా అభిప్రాయం. ఎందుకంటే

i. భాష ఆధారంగా చేపట్టిన ఇప్పటి రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణ వల్ల బ్రిటిష్ పాలనలో కాని, స్వదేశీ సంస్థానాలలో కాని వేరు వేరు ప్రాంతాలలో ఉంటున్న ప్రజలు ఒక రాష్ట్రంగా సంఘటితం చేశారు.

ii. అయితే వీరు చట్టం దృష్టిలో మాత్రమే సంఘటితం (ఐక్యం) చేశారు, మానసికంగా ఏ రకమైన ఐక్యత వీరి మధ్య కలగలేదు.

iii. ఒకే భాష మాట్లాడే ఈ ప్రజల మధ్య అనేక ప్రాంతీయ వ్యత్యాసాలు ఉన్నాయి. భాషలో అనేక యాసలు ఉండి ఒక ప్రాంతం వారే అధికారం చెలాయించారు. దీంతో మిగిలిన ప్రాంతాల వారు తాము వెనకబడిపోతున్నామనే భావనలో ఉండేవారు. ఇది ప్రాంతీయ వ్యత్యాసాలకు దారితీసింది.

iv. ఉదా:- హైదరాబాద్ సంస్థానంలో తెలుగు, మరాఠీ, కన్నడ మూడు భాషలు మాట్లాడే ప్రజలున్నప్పటికి వారి మధ్య భౌగోళిక సారుప్యత వల్ల ఒక్కటిగా ఉండేవారు. రాష్ట్రాల పునఃవ్యవస్థీకరణలో భాగంగా ఈ రాష్ట్రాన్ని విచ్ఛిన్నం చేసి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటకలో కలిపారు. అక్కడి ప్రజలతో వీరు మమేకం కాలేక ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు మొదలు పెట్టారు.

**6 .ఇందిరాగాంధీ తీసుకున్న ఏ చర్యలను 'వామపక్ష పంథా వైపు మళ్లించడం' గా పేర్కొన్నారు? అంతకు ముందు దశాబ్దాలతో పోలిస్తే ఇవి ఏ విధంగా భిన్నమైనవి? ఆర్థిక శాస్త్ర అధ్యాయాల ఆధారంగా ప్రస్తుత**

విధానాలకు, వీటికీ తేడా ఏమిటో పేర్కొనండి.

1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో తక్కువ మెజారిటీ సాధించడం, చాలా రాష్ట్రాల్లో ఓడిపోవడం ఇందిరాగాంధీ ఆలోచనా విధానంలో మార్పు కలిగించింది. పార్టీ సామాన్య ప్రజలకు దూరం అవుతోందని గ్రహించి వారిని పార్టీకి దగ్గర చేసే అనేక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. వాటిలో కొన్ని..

i. 1969లో ప్రైవేటు బ్యాంకులను జాతీయం చేశారు.

ii. 1971లో రాచరిక భరణాన్ని రద్దు చేసి, రాచరిక కుటుంబాల వారికి ఉన్న బిరుదులను రద్దు చేశారు.

iii. 'గరీబీ హటావో' అన్న నినాదంతో అనేక పేదరిక నిర్మూలణా కార్యక్రమాలను అమలుచేయటం.

iv. ఈ నిర్ణయాలను కొంతమంది 'వామపక్ష పంథా వైపు పార్టీని మళ్లించడంగా పేర్కొన్నారు.

7. భారత ప్రజాస్వామ్యాన్ని అత్యవసర పరిస్థితి ఏ విధంగా వెనక్కి తీసుకుపోయింది.

i.. జనసంఘ్ నాయకుడైన జయప్రకాష్ నారాయణ్ నేతృత్వంలో ప్రతిపక్షాలు ఐక్యమై కాంగ్రెస్‌కు, ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఇదే 'జె.పి.ఉద్యమం' గా పేరుపొందింది.

ii. ఇది అంతకంతకూ తీవ్రం కావడంతో 1975లో శాంతి భద్రతలు కాపాడే పేరుతో అత్యవసర పరిస్థితి విధించారు.

i. ఈ కాలంలో దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయింది.

ii. శాంతి, భద్రతల పేరుతో అనేక అణచివేత చర్యలకు ప్రభుత్వం పాల్పడింది.

iii. పౌరులకు రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రాథమిక హక్కులు నిలిపివేశారు.

iv. అయితే పౌర హక్కులు లేకపోవడంతో తమ నిరసనను వ్యక్తం చేసే అవకాశం ప్రజలకు లేకపోయింది.

ఈ విధంగా అత్యవసర పరిస్థితి భారత ప్రజాస్వామ్యాన్ని వెనక్కి తీసుకుపోయింది.

8.అత్యవసర పరిస్థితి కాలంలో ఏ విధమైన వ్యవస్థాగత మార్పులు వచ్చాయి?

అత్యవసర పరిస్థితి కాలంలో చెప్పుకోదగిన ముఖ్య పరిణామం రాజ్యాంగానికి 42వ సవరణ చేయడం. ఇది 1976లో చేశారు. ఇది దేశంలో అనేక మార్పులను తీసుకువచ్చింది. ఈ సవరణ ఉద్దేశ్యాలు...

i. ఎన్నికల వివాదాలలో న్యాయస్థానాలకు చోటు లేకుండా చేయడం.

ii. రాష్ట్ర ప్రభుత్వాలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడం.

iii. సామాజిక, ఆర్థిక, మార్పుకి ఉద్దేశించిన చట్టాలకు న్యాయస్థానాల నుంచి రక్షణ కల్పించడం.

iv. న్యాయ వ్యవస్థ పార్లమెంట్‌కు లోబడి ఉండేలా చేయడం.

Prepared by:
**Rambabu Sunkari**
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt